గుడిపాల: నరహరిపేట సమీపంలో భద్రకాళమ్మ గుడిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు, బంగారుపాళెం: మొగిలి శివాలయంలో భక్తుల సందడి





పూతలపట్టు: అన్నదానం చేస్తున్న సర్పంచ్ పద్మజరాణి



సరి'కొత్త' ఆశలతో.. ఆరంభం

- ఆలయాల్లో విశేష పూజలు
- కిటకిటలాడిన భక్తులు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

చిత్తూరు రూరల్: సరికొత్త ఆశలతో స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆరంభించారు. ఊరూవాడా సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేకువజాము నుంచే ఆలయాల్లో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. మూలస్థానంలోని దేవతమూర్తులకు అభిషేక పూజలు జరిపించారు. శ్రీ కోదండరామస్వామి ఆలయం, అగస్తీశ్వరస్వామి ఆలయం, దుర్గమ్మ ఆలయం, సుందరవినాయక స్వామి ఆలయాల్లో భక్తులు కిటకిటలాడాయి. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనభాగ్యం కల్పించారు.

చర్చిల్లో ప్రార్థనలు

నగరంలోని టౌన్‌చర్చి, జాన్‌బాస్కో చర్చి, తెలుగు లూక్స్ చర్చి, బీటీ మెమోరియల్ చర్చిల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రబోధకులు ప్రసంగించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్వీట్లు పంచిపెట్టారు.

ఉదయం నుంచే తాకిడి

బంగారుపాళెం: మండల కేంద్రంలో యువకులు ఆదివారం రాత్రి నుంచి నూతన సంబరాలు మొదలెట్టారు. వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మొగిలి శివాలయం, బంగారుపాళెం ముత్యాలమ్మ ఆలయం, ఓంశక్తి ఆలయం, వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయం, జలకంఠేశ్వరస్వామి ఆలయం, నలగాంపల్లెలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, మొగిలివెంకటగిరిలోని కోదండరామాలయం, గంగమ్మ ఆలయాల్లో ఉదయం నుంచి భక్తుల తాకిడి ప్రారంభమైంది. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అధిక సంఖ్యలో హాజరయ్యారు.







గుడిపాల: పూజలందుకున్న దుర్గాలమ్మ, బంగారుపాళెం : విశేషాలంకారంలో జలకంఠేశ్వరస్వామి, ముత్యాలమ్మ

బాణసంచాతో స్వాగతం

పూతలపట్టు: యువత ఆదివారం రాత్రి నుంచి నూతన సంవత్సర సంబరాలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అర్ధరాత్రి 12 గంటలకు 2023 సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరం 2024కి బాణాసంచా పేల్చి స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సోమవారం ఉదయం వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డిని, నాయకులు జగదీశ్వర్‌రెడ్డిని మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

1000 మందికి అన్నదానం

మండలంలో ఆలయాల్లో నూతన సందడి నెలకొంది. పి.కొత్తకోట పంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సర్పంచ్ పద్మజా అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా 1000 మందికి అన్నదా నం చేశారు. కార్యక్రమంలో భక్తులు, పంచాయతీ పరిధిలోని ప్రజలు ఎక్కు వ మంది పాల్గొన్నారు. స్వామి వారి దర్శనానంతరం అన్నదానాన్ని భక్తులు స్వీకరించారు. అనంతరం మండలంలో చర్చిలలో ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక ఆరాధనలు, ప్రార్థనలను పాస్టర్లు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించారు.

అన్ని దేవాలయాల్లో ..

గుడిపాల: మండలంలోని పలు అమ్మవారి దేవాలయాల్లో సోమవారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. నరహరిపేట వద్ద ఉన్న భద్రకాళమ్మ, బొమ్మసముద్రంలో ఉన్న దుర్గాలమ్మ, నంగమంగళం వద్ద ఉన్న రేణుకాంబ అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి వచ్చిన వారందరికీ అన్నదానం చేశారు.

కేక్ కట్ చేసి..

తవణంపల్లె: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీపీ గీతారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు భారతి, వైస్ ఎంపీపీ శోభారెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ ఆకాంక్షించారు. ఎంపీడీఓ కార్యాలయంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో నూతన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంది.





చిత్తూరు నగరంలోని కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు, కోదండరామస్వామి ఆలయంలో క్యూకట్టిన భక్తులు





టౌన్‌చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్ రెవరెండ్ క్రిస్టియన్ దాస్, ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

వరసిద్ధి వినాయక స్వామి సేవలో ప్రముఖులు



చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు



పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఉదయం పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శ్రీశైల దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ చక్రపాణి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి కుమార్తె రమాదేవి, నటుడు గల్లా అశోక్, స్త్రీ శిశు సంక్షేమశాఖ రాయలసీమ జోన్ చైర్‌పర్సన్ శైలజ చరణ్ రెడ్డి స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.



వినాయకుని సేవలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ శైలజ చరణ్ రెడ్డి దంపతులు

అందరికీ శుభం కలగాలి

చిత్తూరు కార్పొరేషన్: ప్రజలందరికీ శుభం కలగాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తూ జగనన్న పాలన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ సారథికి తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఎన్ని కష్టాలు వచ్చినా భగవంతుడి దయతో వాటిని నెగ్గుకు రావాలన్నారు. అందరూ సుఖసంతోషాలతో కుటుంబసభ్యులతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

మొక్కల పంపిణీ

పలమనేరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం ఐదు మొక్కలైనా నాటాలని పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో సోమవారం ఆయన మొక్కలను పంపిణీ చేశారు. ఇప్పటికే పట్టణంలో 11వేల మొక్కలను పంపిణీ చేశామని, ఈ ఏడాదిలో 15వేల మైలురాయిని దాటాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆయన కోరారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

యాదమరి: రాబోవు శాసనసభ ఎన్నికల్లో అందరు కలసి ఐకమత్యంగా పనిచేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. ఆయన పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రం జగనన్న హయాంలో ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. రాబోవు ఎన్నికలలో అందరం ఐకమత్యంగా కలసిమెలసి ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేయాలన్నారు. రాబోవు ఎన్నికలలో జగనన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎంఎస్ బాబును సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టీటీడీ బీసీ ఎంప్లాయీస్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి(అలిపిరి) : స్థానిక టీటీడీ పరిపాలన భవనంలో సోమవారం టీటీడీ బీసీ ఎంప్లాయీస్ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఈవో ఏవీ ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, శేషబాబు ఆవిష్కరించారు. అనంతరం జేఈవో సదాభార్గవి, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, అడిషనల్ ఎఫ్ఏ అండ్ సీఏవో కస్తూరి బాయి, డీఈవో బోర్డు సెల్ శివకుమార్‌రెడ్డి, వీజీవో బాలిరెడ్డి తదితరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం అధ్యక్షుడు పావులూరు రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి గంగా రాజ్ కుమార్ యాదవ్, కోశాధికారి కామరాజు, సాయి కుమార్, మునిబాల కుమార్, రామచంద్ర, శైలేంద్ర కుమార్ పాల్గొన్నారు.

చిత్తూరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పుష్పగుచ్ఛం అందిస్తున్న బుల్లెట్‌సురేష్, గుడిపాల: మంత్రిని కలిసిన ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వసంతాపురం సర్పంచ్ రజినీకాంత్









ప్రముఖులకు నూతన శుభాకాంక్షల వెల్లువ

చిత్తూరు కార్పొరేషన్: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో సోమవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు కుటుంబసభ్యులతో కలిశారు. మొదలియార్ కార్పొరేషన్,చైర్మన్ బుల్లెట్ సురేష్, ఆయన కుమారుడు అప్పు తిరుపతిలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుడిపాల ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వసంతాపురం రజనీకాంత్, యువజన అధ్యక్షుడు శిలంబరసన్ మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

జెడ్పీ సీఈవో కార్యాలయంలో..

నగరంలోని జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో జిల్లా యూత్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్, పీఐయూ ఈఈ రమణయ్య, పలమనేరు డీఎల్‌డీఓ ఉమావాణి, డీపీఆర్సీ డీసీ షణ్ముగం, ఏపీ హెచ్ఎం సంఘం నాయకులు అరుణకుమార్, రవీంద్రనాథరెడ్డి, వీఆర్వో సంఘం అధ్యక్షుడు బాలాజీరెడ్డి, చిత్తూరు, గుడిపాల, పాలసముద్రం, వెదురుకుప్పం, జీడీనెల్లూరు, యాదమరి, పూతలపట్టు ఎంపీడీఓలు సుధాకరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామానారాయణరెడ్డి, ప్రేమ్‌రాజ్‌కుమార్, సుధాకర్, శివరాజ్, గౌరి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యులు అమీన్‌బాయ్, ఉపాధ్యాయ సంఘాల నేతలు రమణ, చెంగల్రాయమండడి, నరోత్తమరెడ్డి, గంటామోహన్, కుప్పం పీఆర్ఐ డీఈ గురువారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

డీఐజీ కార్యాలయంలో..

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ డీఐజీ గిరిబాబుకు ఆయన కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ ఉషారాణి, సబ్‌రిజిస్ట్రార్లు రహంతుల్లా, వినోద్, సత్యనారాయణ, పద్మశేఖర్‌రెడ్డి, చిత్తూరు అర్బన్ సబ్‌రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్, డీఐజీ కార్యాలయ సిబ్బంది సన్మానించి సత్కరించి కేక్ కట్ చేయించారు.

ఎమ్మెల్యే నివాసంలో..

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు ఆయన నివాసంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, మేయర్ అముద, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, గుడిపాల ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్, టౌన్‌బ్యాంకు చైర్మన్ రాంగణేష్, నాయకులు లోకేష్‌రెడ్డి, కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి బంగ్లాలో రేంజర్లు బాలకృష్ణారెడ్డి, థామస్, శివన్న, డీఆర్వోలు, ఎఫ్‌బీఓలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

జెడ్పీ వైస్ చైర్మన్‌కు..

యాదమరి: జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డికి యాదమరి మండల నాయకులు ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ అముద, కమిషనర్ అరుణ



జెడ్పీ వైస్‌చైర్మన్ ధనంజయ రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దార్ హనుమంతు



జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన జెడ్పీ కార్యాలయ సిబ్బంది



డీఐజీ గిరిబాబుకు శుభాకాంక్షలు తెలిపిన సబ్‌రిజిస్ట్రార్లు, కార్యాలయ సిబ్బంది



డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎఫ్ఆర్వోలు



పూతలపట్టు: జెడ్పీ సీఈఓకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ గౌరి

విజయానందరెడ్డి ఇంట నూతన సంబరం



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న విజయానందరెడ్డి

చిత్తూరు రూరల్: ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి ఇంటా నూతన సంబరం అంబరాన్నంటింది. నగరంలోని కొంగారెడ్డిపల్లిలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కుల దేవతకు పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త డీకే శ్రీనివాసులును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



డీకే శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న విజయానందరెడ్డి



విజయానందరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నగర కమిషన్ అరుణ

క్లుప్తంగా

ఎన్‌హెచ్ఎం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

చిత్తూరు రూరల్: నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ఎన్‌హెచ్ఎం క్యాలెండర్లను డీఎంహెచ్ఓ ప్రభావతిదేవి చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఐఓ రవిరాజు, టీబీ అధికారి వెంకటప్రసాద్, డీపీఎంఓ హర్షవర్ధన్, అధికారులు శ్రీనివాసులు, శిరీష, జార్జ్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్..



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

బంగారుపాళెం: స్థానిక మండల విద్యావనరుల కార్యాలయం ఆవరణలో సోమవారం యూటీఎఫ్ నూతన క్యాలెండర్, డైరీ 2024ను ఎంఈఓ నాగేశ్వర్‌రావు, రమేష్‌బాబు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మొగిలయ్య, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, కోశాధికారి మహేష్, జిల్లా కార్యదర్శి సరిత, నాయకులు రమేష్, రఘుపతి, చెంగయ్య, బుగ్గయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓంశక్తి భక్తుల అన్నదానం



అన్నదానం చేస్తున్న ఓంశక్తి భక్తులు

బంగారుపాళెం: మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామంలో సోమవారం ఓం శక్తి భక్తులు అన్నదానం చేశారు. ఉదయం స్థానిక గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామానికి చెందిన ఓం శక్తి భక్తులు మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేశారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు



గుడిపాల: క్రికెట్ విజేతలు



గుడిపాల: విజేతలకు బహుమతుల ప్రదానం

గుడిపాల: మండలంలోని పాపసముద్రంలో నాలుగు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక సర్పంచ్ చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 28 టీమ్‌లు పాల్గొన్నాయి. తమిళనాడుకు చెందిన మాలిపట్టు జట్టు మొదటి స్థానం సంపాదించుకొని రూ.7,777 మొదటి బహుమతి, పాపసముద్రం రెండవ బహుమతి రూ.5,555, కిల్లారిపల్లె మూడవ బహుమతి రూ.3,333 సోమవారం అందజేశారు.

వృద్ధుడి మృతి



మృతి చెందిన రామకృష్ణయ్య

పాకాల: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం వృద్ధుడు మృతి చెందాడు. మృతుడు చిత్తూరులోని బజారు వీధికి చెందిన రామకృష్ణయ్య(75)గా గుర్తించినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

కల్యాణం..కమనీయం



గుడుపల్లె: స్థానిక శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం సోమవారం కనుల పండువగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల హోరు నడుమ శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. తర్వాత స్వామి వారిని పుర వీధులలో ఊరేగించారు. ఇంటింటా కర్పూర నీరాజనాలు సమర్పించారు.